

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

# ఉమ్మడి నల్గొండ జిల్లా

మంగళవారం 12-05-2026 | పేజీలు :08


## విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారం

**నకిరేకల్, మే 11(విజన్ ఆంధ్ర ):**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ జూని యర్‌కళాశాలలో సోమవారం నిర్వహించిన విద్యా వారోత్సవాల కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ "విద్యే సమాజ అభివృద్ధికి మూలా ధారం. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోంది" అని అన్నారు.అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.

## రైతుల పక్షాన పోరాడుతా

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి మే 11 ( విజన్ ఆంధ్ర)**



పోచంపల్లి మండలంలోని రేవనపల్లి, గౌస్కొండ, భీమనపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తెచ్చి కొనుగోలు కేంద్రాలకు నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు తూకం చేయకపోవడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తూకం పేరిట 42 కిలోలు ధాన్యం బస్తాన్ని ధాన్యం కాంట వేస్తూ రైతుల కష్టాన్ని రైస్ మిల్లులు యాజమాన్యాలు దోచుకుంటున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తుందని ఆయన తెలిపారు. లారీలు తూకం పేరిట బస్తకు రూపాయి వసూలు చేస్తున్న సివిల్ సప్లై అధికారులు ఇప్పటివరకు వారి విషయంలో జోక్యం చేసుకోకుండా కొనసాగించడం ప్రభుత్వ నిర్ల క్ష్యానికి నిదర్శనం అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పడ్డ లారీల సమస్యతో పాటు రైస్ మిల్లుల యాజమాన్యం వైఖరిని మార్చి వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే టీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ సమస్యలను వివరించి రైతుల పక్షాన పోరాడేందుకు కేసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో హైవేని దిగ్బంధం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీప మాడుగుల ప్రభాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం నోముల మాధవరెడ్డి బత్తుల శ్రీశైలం రైతులు పాల్గొన్నారు బత్తుల శ్రీశైలం రైతులు పాల్గొన్నారు.

## మీ రక్తదానం..రేపటి ఎవరికో జీవదానం..

**సూర్యాపేట మే 11 (విజన్ ఆంధ్ర):**



మీరు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపా డాలని సూర్యాపేట మెడ ికల్ సూపరింటెండెంట్ ఇంచార్జ్ శ్రీకాంత్ బట్టు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సూర్యాపేట ప్రభు త్వ జనరల్ హాస్పటల్లో ఇంటర్నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా జాయింట్ జనరల్ సెక్రెటరీ రాజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ కు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్త దానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, అత్యవసర సమయా ల్లో రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం జనార్దన్,ఉపేందర్,బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ ఎడ్వర్డ్, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ రేణుక భాయ్,తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ట్రెజరర్ గాజుల నరేష్, జిల్లా అధ్యక్షులు రామావత్ కొండల్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ నాగలక్ష్మి, జిల్లా కన్వీనర్ సుజిత్, శ్రీకాంత్, సునీల్, శివలింగ ప్రసాద్, శోభన్, నరేష్, ప్రశాంత్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కలెక్టర్ చంద్రశేఖర్**

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరి:మేయర్ చైతన్య**

**జల్ సంచయ్ జన బాగిదారి' ప్రచార రథం ప్రారంభం.**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే11 ( విజన్ ఆంధ్ర)**



నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవాలని కోరారు.'జల్ సంచయ్ జన బాగిదారి' కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని సోమవారం కలెక్టరేట్ వద్ద కలెక్టర్ చంద్రశేఖర్, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారం భించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థిత ులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రచార వాహనం జిల్లాలోని అన్ని గ్రామాలను సందర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ద్వారా నీటి సంరక్షణ,నీటి పొదుపు,ఉన్న నీటి వనరుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు.నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్లు,వ్యక్తిగత సోక్ పిట్లు,నీటిని వృద్ధి పరిచే ఫామ్ పాండ్స్,నీటి సంరక్షణ కట్టడాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.జిల్లాలోని ప్రజలందరూ నీటిని పొదు పుగా వాడుకోవాలని,నీటి వనరులను సంరక్షించుకోవాలని కోరారు.నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. నీటిని పొదుపుగా వాడు కుంటే వచ్చే తరాల వారికి నీటి కొరత లేకుండా చూడవచ్చని తెలిపారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, భావితరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లు నిర్మించుకునే వారికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూస్తామని అన్నారు. నీటి సంరక్షణ చర్యలపై కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డీపీఆర్ఓ వెంకటేశ్వర్లు,స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, డీఆర్డీవి సిబ్బంది,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలి

**తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా తూకం వేయాలి**

**సీపీఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే11 (విజన్ ఆంధ్ర):**



రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లో యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉమ్మడి జిల్లా మంత్రులు రబీ సీజన్ ధాన్య సేకరణపై ఇంతవరకు సమీక్ష జరుపకపోవడం దారుణం అని అన్నారు. ఇకనైనా జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించి 15 రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.లేనియెడల రైతాంగాన్ని సమీకరించి ఎక్కడికక్కడ నిర్బంధిస్తామని హెచ్చరించారు.జిల్లాలో 459 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 6 లక్షల 50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు సగం కూడా కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులు రోజుల తరబడి వెయిట్ చేస్తున్నారని అన్నారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొను గోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోందని తెలిపారు. కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో లేవని,రైతులకు మంచినీటి వసతి కూడా కల్పించడం లేదని ఆరోపించారు.తమ పార్టీ ప్రతినిధి బృందాలు సర్వే చేసిన కొనుగోలు కేంద్రాల్లో తాలు, తేమ పేరుతో తరుగు కలిపి 40 కిలోల బస్తాకు అదనంగా 2 నుండి 10 కిలోలు తూకం వేస్తున్నారని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలను పంపి ఎత్తించడం లేదని అన్నారు. లారీలు మిల్లుల వద్ద రోజుల తరబడి దిగుమతి చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపడం లేదని పేర్కొన్నారు.మిల్లుల వద్ద వెయిటింగ్ ఉన్నందుకు రైతుల నుండి చార్జీలు వసూలు చేస్తున్నారని,కొన్ని కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత ఉందని తెలిపారు.ట్రక్కు షీట్లు ఇచ్చే చోట కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ కొన్ని కేంద్రాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.తాలు, తరుగు పేరుతో బస్తా ధాన్యానికి అదనపు తూకం వేయరాదని అన్నారు.తూకం వేసిన వెంటనే రైతులకు ట్రక్కు షీట్ ఇవ్వాలని,2 నుండి 3 రోజుల్లో రైతులకు డబ్బు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీలను పంపి వేగంగా కొనుగోలు చేసి మిల్లుల వద్ద కూడా వెంటనే దిగుమతి చేయాలన్నారు.మిల్లుల వద్ద దిగుమతి చేయని పక్షంలో ప్రత్యేకంగా ప్రైవేటు గోదాములను లీజుకు తీసుకొని దిగుమతి చేయాలని సూచించారు.మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేయకుండా మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నారని అన్నారు. (మిగతావార్త 2వ పేజీలో )

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం..రోడ్డెక్కిన రైతులు

శాలిగౌరారం,మే 11 (విజన్ ఆంధ్ర)



“డబ్బులు ఇస్తేనే లారీలు వస్తున్నాయి” అంటూ నకిరేకల్–శాలిగౌరారం రహదారిపై అడ్లూరు గ్రామ రైతులు ధర్నా నిర్వహించారు.శాలిగౌరారం మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవ్యవస్థలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.లారీ డ్రైవర్లు డబ్బులు ఇస్తేనే ధాన్యం లోడుకు వస్తున్నారని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కూడా పట్టించుకోవడం లేదని నకిరేకల్–శాలిగౌరారం ప్రధాన రహదారిపై ఎర్రటి ఎండలో రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.పంటను అమ్ముకోవాలనే ఆశతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం.. రోజులు గడిచినా తరలింపుకు నోచుకోకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. “వర్షాలు వస్తే మా ధాన్యం తడిసిపోతుంది..అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు” అంటూ రైతులు మండిపడ్డారు.లారీలు పంపించాలంటే అదనపు డబ్బులు అడుగుతున్నారని, చిన్న రైతులు దీనివల్ల మరింత నష్టపోతున్నారని తెలిపారు.రోడ్డుపై రైతుల ధర్నాతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న తహసిల్దార్ మాధవ రావు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. రైతులెవ్వరు లారీ డ్రైవర్లకు డబ్బులు ఇవ్వద్దని, ఎవరైనా డబ్బులు అడిగితే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా,సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మధ్యవర్తుల దందా పెరిగిందని ఆరోపించారు.వెంటనే లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని,నిర్లక్ష్యం వహిస్తున్న కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

నేరేడుచర్ల, మే11విజన్ ఆంధ్ర:



బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్ట్ చేయాలనని నేరేడుచర్ల బి ఆర్ ఎస్ నేతల డిమాండ్ చేశారు సోమవారం నేరేడుచర్ల మండల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకర్ల సమావేశంలో డి సి సి బి మాజీ డైరెక్టర్, 3వ వార్డ్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడిన సాయి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు పోక్సో చట్టం కింద కేసు నమోదు అయినా కూడా 48 గంటలు గడిచిన అరెస్ట్ చేయకపోవడం దారుణమన్నారు చట్టం ప్రకారం 24 గంటల్లో అరెస్ట్ చేయాలిని బాధితురాలికి న్యాయం చేయాలిని రక్షణ కల్పించాలనీ బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలని కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు గనుక కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి నుండి తొలగించాలన్నారు కేసులో సెక్షన్లు మార్చి నిర్లక్ష్యం వహించిన పోలీసులను సస్పెండ్ చేయాలి...ఆడబిడ్డకు అన్యాయం చేసి కులం అడ్డుపెట్టుకున్న బండి సంజయ్ బాధితురాలు కూడా బీసీ అని మర్చిపోయావా...బాధితురాలు కుటుంబాన్ని బెదిరించిన బండిసంజయ్ నీ నిందితుడిగా చేర్చాలి..ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంజమూరి యశోద రాములు, పిచ్చి రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, పోకబత్తిని శేఖర్, ఇంజమూరీ శ్రీను, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, సోషల్ మీడియా లంకెపల్లి నాగార్జున చిట్యాల శ్రీను, పెదపంగు ఉపేందర్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

శాలిగౌరారం,మే 11 (విజన్ ఆంధ్ర)




ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో శాలిగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగం గా సోమవారం శాలిగౌరారం గ్రామంలో ముందస్తు “బడిబాట” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయబడుతోందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి విద్యను అందించేందుకు ముందుకు రావాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో 2026 పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులను ఘనంగా అభినందించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నగదు బహుమతులతో సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎస్ఎస్సీ పరీక్షల్లో 546 మార్కులు సాధించిన వాడపల్లి దివ్య తండ్రి శివరాజుకు రూ.3,000 నగదు బహుమతి, 509 మార్కులు సాధించిన కొప్పుల వర్షిత్ తండ్రి సుధాకర్‌కు రూ.2,000 నగదు బహుమ తిని ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మందుల సైదులు, ప్రధానోపాధ్యాయులు కె మల్లయ్య, ఉపసర్పంచ్ టి పాపా రాములు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ యల్లమ్మ,వడ్లకొండ పరమేష్, పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం..

సూర్యాపేట మే 11:(విజన్ ఆంధ్ర)



ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. సోమవారం సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

బీబీనగర్, మే 11 (విజన్ ఆంధ్ర)




వేసవి శిక్షణ శిబిరం పిఎం శ్రీ, జడ్పీహెచ్ఎస్ బీబీనగర్ పాఠశాల నందు ప్రారంభించడం జరిగింది స్థానిక జడ్పీహెచ్ఎస్ బీబీనగర్ ఉన్నత పాంశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి జి సురేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో సృజనాత్మకతను పెంపొందించడానికి విద్యార్థులు సెల్ఫోన్ వ్యసనం బారిన పడకుండా ఉండటానికి ఇవి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు పాఠశాల లో సమ్మర్ క్యాంప్ 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించబడుతుందని ఉదయం 08 గంటలకు నుండి 12 గంటల వరకు నిర్వహించబడుతుందని ఇన్స్ట్రక్షన్స్ మరియు అన్ని ఆట వస్తువులు వసతులు ఏర్పాటు చేయబడినవి తెలియజేశారు హాజరయ్యే పిల్లలకు స్నాక్స్ టిఫిన్ అందజేయబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ాూాజూాషె చైర్ పర్సన్ కే విజయలక్ష్మి మాట్లాడుతూ బీబీనగర్ లోని విద్యార్థులు అందరూ ఈ శిక్షణ శిబిరంను వినియోగించుకోవాలని కోరారు

## యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా తూకం వేయాలని,జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేసి యుద్ధప్రాతిపదికన కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారీ ఐలయ్య, పాలడుగు నాగార్జున, డబ్బికార్ మల్లేష్,బండా శ్రీశైలం, కందాల ప్రమీల,సయ్యద్ హాషం, వి వెంకటేశ్వర్లు,పి.నర్సిరెడ్డి, గంజి మురళి,మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, కంబాలపల్లి ఆనంద్,బొజ్జ చిన్న వెంకులు,రాచకొండ వెంకన్న, పెంజర్ల సైదులు,పీ వరలక్ష్మి, అవిశెట్టి శంకర్,జిట్ట నగేష్, సరోజ,కొండ అనురాధ, ఉడుగుండ్ల రాములు,కొండేటి శ్రీనివాస్,రొండి శ్రీనివాస్, నన్నూరి వెంకటరమణారెడ్డి, డి రవి నాయక్,రాగిరెడ్డి మంగారెడ్డి,చేగోని సీతారాములు,రాజు,వెంకన్న, రవి,మల్లు గౌతంరెడ్డి,మన్నెం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం పిఎసిఎస్ చైర్మన్‌గా నాగిరెడ్డి సంధ్యా లింగారెడ్డి

నడిగూడెం, మే 11( విజన్ ఆంధ్ర ):



మండల పరిధిలోని రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గత చైర్మన్ గోసుల రాజేష్ చెన్నకేశవపురం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో, రాష్ట్రంలో పిఎసిఎస్ల పదవీకాలం గత డిసెంబర్ 31తో ముగిసిన నేపథ్యంలో ఇప్పటివరకు అధికారుల ప్రత్యేక పాలన కొనసాగుతోంది. హైకోర్టు ఆదేశాల మేరకు గత సంఘాల డైరెక్టర్లు, చైర్మన్లనే కొనసాగించాలని తీర్పు వెలువడటంతో అన్ని సొసైటీల్లో తిరిగి బాధ్యతల స్వీకరణ జరిగింది. ఈ క్రమంలో రామచంద్రాపురం వైస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డిని అధికారులు చైర్మన్‌గా నియమించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి మాట్లాడుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో రైతులకు అన్ని రకాల రుణాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా కృషి చేస్తానన్నారు. తనను చైర్మన్‌గా ఎంపిక చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు తుమ్మేటి వెంకటరామిరెడ్డి, గార్లపాటి చంద్రశేఖర్ రెడ్డి, బందారపు మల్లికార్జున, మొగలి ఎల్లమ్మ, రణబోతు విశ్వనాథ్ రెడ్డి, గార్లపాటి కమల్ రెడ్డి, మేకల గోవర్ధన్, కృపా బాయి, ములుగురి గురవయ్య, సంఘ కార్యదర్శి చిట్టిమల శ్రీనివాసరావు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగదేవమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం



**నకిరేకల్, మే 11(విజన్ ఆంధ్ర ):**నకిరేకల్ మండలం మాద్రూర్ గ్రామంలో సోమవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించిన గంగదేవమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే ఆలయానికి చేరుకుని గంగదేవమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ “మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. గ్రామ దేవతల ఆశీస్సులతో రైతాంగం, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి. మాద్రూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తాను” అని అన్నారు.

## "సైన్స్ ల్యాబ్" ప్రారంభం

**నేరేడుచర్ల మే 11 విజన్ ఆంధ్ర:**



పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల నందు విద్యావారోత్సవాల మొదటిరోజున పాఠశాలలో నూతనంగా నిర్మించిన"సైన్స్ ల్యాబ్"ను ముఖ్యఅతిథిగా హాజరైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు మరియు పాఠశాల సమ్మర్ క్యాంపు నందు తమ వాయిద్యపరికరాలతో సంగీతవిభావరిని నిర్వహిస్తున్న వర్ధ మాన కళాకారులు సుచిర్, అక్షిత్ లను అతిధులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగరాజు,ఎంపీడీవో శ్యామ్ సుందర్ రెడ్డి ఎంఈఓ ఎం బాలు మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి స్థానిక కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్,యారవ లక్ష్మి మత్స్యశాఖ అధ్యక్షులు యామిని వీరయ్యలతో కలిసి శాలువాలతో సత్కరించి అభినందించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని సద్వినియోగ పరు చుకునేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు విద్యార్థుల సృజనను వెలికితీయుటకు,సహపాఠ్య కార్యక్ర ్మాల నిర్వహణకు సమ్మర్ క్యాంపులు ఎంతో తోడ్పడతాయని విద్యా ర్థులందరూ సద్వినియోగ పంచుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు,జానకి రాములు నాగమణి యాదగిరి బాలు వై జానయ్య బికోజి జినాగేష్ ఆర్ రాజు సరస్వతిసరితసిబ్బంది పాల్గొన్నారు.

## కిన్నెర మైసయ్య కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల చేయూత

**పెన్‌పహాడ్, మే 11( విజన్ ఆంధ్ర )**




మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కిన్నెర మైసయ్య కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మైసయ్య 5వ రోజు కార్యక్రమం (చిన్న దినం) సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ 9వ వార్డు మెంబర్ గోకాని ఇందిరమ్మ (మల్లికార్జున్) మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. అలాగే బిఆర్ఎస్ 2వ వార్డు మెంబర్ మేకపోతుల దుర్గ జానయ్య చిన్న దినం కార్యక్రమ భోజన నిమిత్తం చికెన్ అందజేసి తమ వంతు సాయం అందించారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కష్ట కాలంలో బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రామినేని కృష్ణయ్య, హిమాకర్ రెడ్డి, పుట్టల శ్రవణ్ కుమార్, గంగారపు శేఖర్, గంగారపు సైదులు, గంగారపు నవీన్, గంగారపు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

**పెన్‌పహాడ్, మే 11 ( విజన్ ఆంధ్ర ):**



మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో బొడ్రాయి, ధ్వజస్తంభం,శీతల మాత కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 9 నుంచి 13 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా, మూడవ రోజైన సోమవారం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రాయప్రోలు శ్రీరాములయ్య శర్మ నేతృత్వంలోని 15 మంది అర్చక బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శీతల మాత కనకదుర్గమ్మ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించేందుకు నిర్వహించిన బండి పాట వేలం రసవత్తరంగా సాగింది. ఈ పోటీలో మోదాల గోపయ్య కుమారులు నాగేష్ – సతీష్‌లు 65 వేల రూపాయలకు బండి పాటను పాడుకొని దక్కించుకున్నారు. అనంతరం తమ ట్రాక్టరులో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా 1008 మంది మహిళలు జలబిందులతో మంగళ వాయిద్యాల నడుమ మామిడి తోరణాలు కట్టిన గ్రామ దేవతల విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. డీజేలు, బ్యాండ్ మేళాల హోరుతో గ్రామం మారుమోగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కటాక్షం పొందారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులతో పాటు మోదాల వెంకటేశ్వర్లు, నాగరాజు, చల్లా శ్రీను, గోపి, హరీష్, వెంకటయ్య, సింగం వెంకన్న, వీరాంజనేయులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక చేయూత

**చిట్యాల, మే 11(విజన్ ఆంధ్ర):**



స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడమే కాదు, కష్టంలో ఉన్న మిత్రుని కుటుంబానికి కొండంత అండగా నిలవడమని నిరూపించారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సిలువేరు వెంకటేష్ ఇటీవల అకాల మరణం చెందారు. ఆయన హఠాన్మరణంతో ఆ కుటుంబంలో అలుముకున్న చీకట్లను చూసి చలించిన ఆయన తో కలిసి చదువుకున్న పదవ తరగతి 2006–07 బ్యాచ్ అండగా నిలిచారు. మిత్రులు తమ వంతు సహాయంగా యాభై ఆరు వేల రూపాయల నగదును మంగళవారం వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్న వయసులోనే మిత్రుడు మరణించడం తీరని లోటని,వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా మిత్రబృందం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఆవుల రాము యాదవ్, ఊట్కూరి రమేష్, మాచర్ల యాదగిరి, ఆవనగంటి ఆంజనేయులు, తోటకూర మహేష్, మైల వేణు, ఆవనగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు. చదువు పూర్తై దాదాపు 18 ఏళ్లు గడుస్తున్నా, నాటి మిత్రుని కష్టాన్ని చూసి స్పందించిన వీరి దాతృత్వాన్ని గ్రామస్తులు అభినందించారు.

## పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం

**చిట్యాల, మే 11 (విజన్ ఆంధ్ర):**



సమయం ఎంతో విలువైనదని, విద్యార్థులు బాల్యం నుంచే దానిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చిట్యాల పురపాలిక చైర్మన్ పందిరి గీత కోరారు. చిట్యాల పురపాలిక పరిధిలోని పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆమె వేసవి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పుస్తకాలలో ఉండే పాఠ్యాంశాలతో పాటు ఆసక్తి గల నైపుణ్యాలను అభ్యసించడానికి ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని, తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యా వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ మాట్లాడుతూ, వేసవి శిబిరంలో యోగా, వ్యాయామం, క్రీడలు నేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి స్వీయ క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు. తదనంతరం విద్యారు ధ్లకు అభ్యసన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల, ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, జి.ఇందిర,ఎన్.సైదులు, జి.శైలజ, జె.మంజుల, సిహెచ్.శంకర్, ఎన్.సరళ, డి.కుసుమ, కంప్యూటర్ శిక్షకులు బి.నవీన్, యోగా శిక్షకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజులు కట్టడి చేయాలి

**దామరచర్ల, మే 11 ( విజన్ ఆంధ్ర ):**



అడ్మిషన్ ప్రారంభం రోజే 60 శాతం ఫీజులు కట్టాలని కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులను , వాళ్ళ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నాయని , వెంటనే వాటికి అడ్డుకట్ట వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా వసూలు చేసే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఇంటర్మీడియట్ గ్రూపులకే వేరు వేరు పేర్లు పెడుతూ స్టార్ గ్రూప్ అని 120 గ్రూప్, సూపర్ 60 అని,స్పార్క్ గ్రూప్ అని అడ్వాన్స్ గ్రూప్ అని వివిధ పేర్లతో మభ్యపెడుతు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు.

## బండి సంజయ్ కొడుకుని వెంటనే అరెస్ట్ చేయాలి

**పాలకవీడు మే11 (విజన్ ఆంధ్ర)**



కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ పై వెంటనే పోక్సో కేసు నమోదు చేసి , కోర్టులో హాజరు పరచాలని పాలకీడు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కిష్టి పాటిఅంజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో విడుదల చేసిన పత్రికా ప్రకటన ఆయన మాట్లాడుతూ ఒక మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి లోబరుచుకొని జీవితాన్ని నాశనం చేసి ,తనకు దూరంగా బతుకుతున్న బాలికతోబాటు , కుటుంబాన్ని కూడా బెదిరిస్తున్న బండి సంజయ్ కొడుకు పై 48 గంటలు దాటినా ఎఫ్ ఐ ఆర్ నమోదు కాకపోవడం పోలీస్ వ్యవస్థలో తన ప్రభావం ఎంత ఉందో స్పష్టం అవుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బాధిత బాలిక వైపు కాకుండా సంజయ్ వైపు ఉండటం బాధాకరం అన్నారు. అంతా చేసి బీసీ కార్డు వాడుకుని కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,బాధితురాలు కూడా బీసీ కుటుంబం నుంచే వచ్చిందని పేర్కొన్నారు. నిందితుడ్ని అరెస్టు చేసేదాకా బాధితురాలి పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## పశువుల అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..

**సూర్యాపేట రూరల్, మే 11:(విజన్ ఆంధ్ర)**



రైతులు వ్యవసాయ అవసరాలకోసం సంతల నుండి కొనుగోలు చేసే పశువుల రవాణాకు అన్ని అనుమతులు ఉండాలని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. సోమవారం పశువుల రవాణా చేస్తున్న వాహనాలను సూర్యాపేట రూరల్ పోలీసులు పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నందు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రైతులకు పశువుల రవాణా చేస్తున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పశువులను రవాణా చేయడానికి అన్ని అనుమతులు కలిగి ఉండాలని సూచించారు. రైతులు సంతలో పశువులను కొంటే సంబంధిత సంత అధికారుల నుండి రసీదులు తీసుకోవాలని, పశువుల డాక్టర్ చేత రవాణా సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా పశువులను రవాణా చేస్తే చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో పశువుల అక్రమ రవాణాపై పటిష్టనిగా ఉంచామన్నారు. ఎవరైనా పశువులను అక్రమంగా రవాణా చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం సంతల నుండి పశువులను కొనుగోలు చేసే రైతులు సంత నిర్వహణ అధికారుల నుండి అన్ని రకాల అనుమతి పత్రాలు పొందాలని కోరారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నూతనకల్, మే11 (విజన్ ఆంధ్ర):



ధాన్యపు కొనుగోలును వేగవంతంచేయడంతో పాటు కాంటాలు వేయబడి నిలువ ఉన్న ధాన్యపు బస్తాలను వెంటవెంటనే మిల్లులకు ఎగుమతి చేసేందుకు కావలసిన లారీలను అధికారులు సప్లై చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అధికారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆరు గాలం కష్టపడి పనిచేసి పండించిన పంటను గత 45 రోజుల నుంచి కొను గోలు కేంద్రాలలో పోసి,ఆరబెట్టి, తేమశాతం కలిగి ఉండి కూడా కాంటాలు కాక తమ కాంటాలు ఎప్పుడు అవుతాయో తెలియని అయోమయ స్థితిలో రైతులు ఉన్నారని,అకాల వర్షాలు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యపురాసులు తడవ డం తో పాటు నిల్వ ఉన్న బస్తాలు కూడా తడిసి రైతు లు నష్టపోతారనే భయాందోళనలో ఉన్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులను కాంటాలు వేయమని రైతులు అడిగితే కాంటాలు వేసిన బస్తాలకే లారీలు రాక నిల్వ ఉన్నాయని లారీల సప్లై వేగవంతం అయితే తప్ప కాంటాలు వేయలేని పరిస్థితిలో ఉన్నామని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.అధికారులు చొరవ తీసుకొని సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి లారీలను వెంటవెంటనే సప్లై చేసే విధంగా చర్యలు తీసుకుని కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేసి దిగుమ తు లు అయ్యేవిధంగా తగిన ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. లేనట్ల యితే అకాల వర్షంతో ధాన్యపురాశులు తడిసి రైతులకు అపార నష్టం కలుగుతుందని రైతులను దృష్టిలో పెట్టుకొని వారి కష్టాన్ని అర్థం చేసుకొని ప్రభుత్వ అధికారులు కొనుగోలు నిర్వహణను వేగవంతం చేసి లారీలను సప్లై చేసి రైతులకు ఎలాంటి హాని,నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి..

సూర్యాపేట, మే 11 (విజన్ ఆంధ్ర):



యువత స్వయంకృషితో ఎదగాలని వినియోగ దారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. రుచికరమైన వంటకాలు ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు.నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వ్యాపారం లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి,44వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేని శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్,మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి,లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్, గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఇబ్రార్ అహ్మద్, మన్సూర్ (అర్ఫ్), దామోదర్ రెడ్డి,నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగు నాయక్, బొల్లెద్దు వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ నియంత్రికతో పొంచి ఉన్న ప్రమాదం

మునగాల, మే11 (విజన్ ఆంధ్ర)



మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా మారి ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. నియంత్రిక చుట్టూ రక్షణ చర్యలు లేకపోవడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. రోడ్డుకు సమీపంలో ఉండటంతో గ్రామస్తులు, ముఖ్యంగా చిన్నపిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ నియంత్రికను పరిశీలించారు.విద్యుత్ శాఖ అధికారులు వెంటనే రక్షణ గోడ నిర్మించి, భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన..



నూతనకల్, మే 11 (విజన్ ఆంధ్ర):మండల పరిధిలోని ఎర్రపహాడ్, పెదనెమిల గ్రామపంచాయతీలలో ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులకు,హమాలి కూలీలకు,ఉపాధి హామీ కూలీలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరు వాతనే పనికి వెళ్ళాలని సూచించారు.గర్భిణీలు, బాలింతలు,చిన్న పిల్లలు, 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్,ఫీల్డ్ అసిస్టెంట్లు,రేషన్ డీలర్స్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని,అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్,ఎంఎల్ హెచ్ పి సుమాంజలి,హెచ్ ఏ లు కళావతి,ఎంకన్న,ఏఎన్ఎం లు జయమ్మ,ఉమారాని,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే విద్యా వారోత్సవాలు

మునగాల మే11 (విజన్ ఆంధ్ర):



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వారోత్సవాలను నిర్వహిస్తుందని మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యా వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలపేతానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులను నమోదు శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి పి. సునీతారాణి, రిటైర్డ్ ఎంఈఓ ఓరుగంటి రవి, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, యుగంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల టాపర్ బొమ్మిడి మైథిలికి అవార్డు

నడిగూడెం, మే 11 ( విజన్ ఆంధ్ర ):



మండల పరిధిలోని సిరిపురంగ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొమ్మిడి మైథిలి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి ప్రతిభ చాటుకుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బీసీటీఏ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు "మహాత్మా జ్యోతిబాపూలే ప్రతిభా పురస్కారం"ను ఘనంగా ప్రదానం చేశారు.అలాగే పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ద్రా ఉపేందర్‌ను శాలువాతో సత్కరించి అభినం దించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థిని ప్రతిభను కొనియాడారు.

## నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
## మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ

దేవరకొండ, మే 11(విజన్ ఆంధ్ర):




నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ అన్నారు. జల్ సంచయ్ జన బాగిదారి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని సోమవారం ఆమె జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలలో ఈ విషయమై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనం అన్ని గ్రామాలను సందర్శిస్తుందని, తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ద్వారా నీటి సంరక్షణ, నీటి పొదుపు ,ఉన్న నీటి వనరులను ఎలా వినియోగించుకోవాలో వాటికి సంబంధించిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు,నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్లు, వ్యక్తిగత సోక్ పిట్లు, నీటిని వృద్ధిపరిచేందుకు తోడ్పడే ఫామ్ పాండ్స్ ,నీటి సంరక్షణ కట్టడాలపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వనరులను సంరక్షిం చుకోవాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాల ని తెలిపారు. భావితరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, మున్సిపల్ పరిధిలో ఇల్లు నిర్మించుకునే వారికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూస్తామని, నీటి సంరక్షణ చర్యలపై కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో డ్యానియేల్, డీఆర్డీఏ అధికారులు , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం, తదితరులు పాల్గొన్నారు .

మున్సిపల్ కార్మికులకు టోపీలు, మాస్కుల పంపిణీ..

వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికులకు ఎండ బారిన పడకుండా మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ చేతుల మీదుగా టోపీలు, మాస్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నూతన పనులకు శంకుస్థాపన

పాలకవీడు మే11 (విజన్ ఆంధ్ర)



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే నెల 10 నుంచి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలలో భాగంగా సోమవారం పాలకవీడు మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయం నందు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 87 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో కేజీబీవీ రక్షణ గోడ, ఇతర మౌలిక సదుపాయాలకు పాలకవీడు మండల సర్పంచ్ పల్లి సుజాత కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్, మాజీ ఎంపీపీ గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీ, ఏ ఈ శ్రీనివాసరెడ్డి, ఎం ఈ ఓ ఇంజమూరి కాటయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టు ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నార్కట్ పల్లి మే 11(విజన్ ఆంధ్ర):



నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ ఆలయ నూతన చైర్మన్‌గా నియమితులైన వారాల రమేష్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన డైరెక్టర్లుగా కొమ్ము శ్రీను,మదుల నరసింహ,రంగ శ్రావణ్ కుమార్,నల్ల అనిత,పాల మహేష్, వీరవెల్లి రఘునాథ్,మర్రి లింగస్వామి, గడ్డగూటి యాదయ్య,రేగట్టె శ్రీనివాస్ రెడ్డి,ప్రజ్ఞాపురం సత్యనారాయణ,ఎదుకుల సంపత్ కుమార్,కమ్మలపల్లి మల్లేష్,గౌరిదేవి లక్ష్మయ్యలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో పురాతనమైన మహిమాన్వితమైన చెర్వుగట్టు ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని,ఆలయ ప్రగతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ మండల ఇన్స్పెక్టర్ సుమతి,మండల పార్టీ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య,చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణ, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు, దేవాదాయ శాఖ అధికారులు,పూర్వ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల నూతన ఎస్ఐ గా ఎ సైదిరెడ్డి

నేరేడుచర్ల, మే 11 విజన్ ఆంధ్ర



నేరేడుచర్ల నూతన ఎస్ఐ గా ఏ సైదిరెడ్డి నియమిస్తూ ఎస్పి నరసింహ ఉత్తర్వులు జారీ చేశారు సూర్యాపేట జిల్లా ఎస్ఐ ల బదిలీల భాగంగా జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు నేరేడుచర్ల కు ఎస్ ఐ.గా ఏ సైదిరెడ్డి నియా మకం అయ్యారు వారు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ విధులునిర్వహిస్తున్నారు ప్రస్తుతం నేరేడు చర్ల పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రనాయక్ సూర్యపేట విఆర్ కు బదిలీ లో వెళ్లారు.

## అక్రమంగా తరలిస్తున్న 52 గోవుల పట్టివేత

చిట్యాల మే 11(విజన్ ఆంధ్ర);



చిట్యాల రైల్వే స్టేషన్ ఎక్స్ రోడ్డు వద్ద అక్రమంగా 52 గోవులను తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు నార్కట్ పల్లి సిఐ కైగూరి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా, అనుమానాస్పదంగా వెళ్తున్నలారీని ఆపి తనిఖీ చేయగా, ఉత్తరప్రదేశ్ కు చెందిన డ్రైవర్ మున్నా ఎటువంటి అనుమతులు లేకుండా 52 గోవులను హైదరాబాద్‌లోని గోవధశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. పశువులను అత్యంత క్రూరంగా నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తుండటంతో, పోలీసులు లారీని స్వాధీనం చేసుకుని గోవులను చింతపల్లిలోని గోశాలకు తరలించారు. ఈ ఘటనపై లారీ డ్రైవర్ మున్నా,సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై ఎం. రవికుమార్ తెలిపారు. నార్కట్ పల్లి ఎస్సై విష్ణు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే ఇసుక సరఫరా

పెన్ పహాడ్, మే 11 ( విజన్ ఆంధ్ర)



తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న నూతన ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెన్ పహాడ్ తహసీల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, సాధారణ గృహ నిర్మా ణాల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలను రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఒక ట్రాక్టర్ ఇసుకను కేవలం రూ. 100 చెల్లించి పొందవచ్చని, ఇందుకుగాను ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా తమ మొబైల్ నంబర్‌తో ముందస్తుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శి, తహసీల్దార్ ఆమోదించిన తర్వాతే రసీదులు జారీ చేయబడతాయని తెలిపారు. ఒక ట్రాక్టర్‌కు రోజుకు గరిష్టంగా రెండు ట్రిప్పుల ఇసుకకు మాత్రమే అనుమతి ఉంటుంది. సాయంత్రం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం వరకు ఇసుక రీచ్‌ల వద్ద వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని, సంబంధిత డ్రైవర్లపై బైండోవర్ చర్యలు తీసుకుం టామని తహసీల్దార్ హెచ్చరించారు. ప్రస్తుతం దోసపాహాడు గ్రామంలో ఇసుక రీచ్ అందుబాటులో ఉందని, ప్రజలందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ చట్టబద్ధంగా ఇసుకను పొంది తమ గృహ నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వారసత్వ భూమిపై అక్రమ పట్టా

**లంచాలు తీసుకుని పట్టా మార్పిడి చేశారు".. మాజీ తహసీల్దార్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కోదాడ,మే 11(విజన్ ఆంధ్ర):



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వారసత్వంగా వస్తున్న భూమిని అక్రమంగా ఇతరుల పేర్లపై పట్టా చేశారంటూ రైతులు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీవెన్స్‌కార్యక్రమంలో భాగంగా కోదాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ప్లకార్డులతో నిరసన చేపట్టి తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. బాధిత రైతుల వివరాల ప్రకారం.. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్లు 615, 616లో సుమారు రెండు ఎకరాల భూమి తమ కుటుంబానికి వారసత్వంగా వస్తోందని తెలిపారు. అయితే గతంలో పనిచేసిన కొందరు తహసీల్దార్లు కాసులకు కక్కుర్తి పడి, అక్రమంగా ఇతరుల పేర్లపై పట్టా మార్పిడి చేశారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా తమ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని వాపోయారు. ఈ సందర్భంగా రైతులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. భూమిపై జరిగిన పట్టా మార్పిడి వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన రైతులు, లంచాలు తీసుకుని అక్రమ పట్టా మార్పిడికి పాల్పడిన తహసీల్దార్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తమ భూమిని తిరిగి తమ పేర్లపై నమోదు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి ఉపేంద్రనే వ్యక్తి తన భూమిని అన్యాయంగా ఎక్కించుకున్నాడు అని వాపోయారు. వారి వెంట సామాజిక కార్యకర్తలు కుదరవెల్లి బసవయ్య, పొడుగు హుస్సేన్, నాలం రాజన్న ఉన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలని ఆర్డిఓ కి వినతి

మునగాల, మే11 (విజన్ ఆంధ్ర):



మునగాల మండల పరిధి లోని నరసింహాపురంలోని ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని సర్పంచ్ వేమూరి సత్య నారాయణ సోమవారం కోదాడ ఆర్డిఓ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం కేటాయించిన ఖాళీ స్థలాలను కొందరు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. అలాగే ముస్లిం కబరస్తాన్ స్థలాన్ని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారుస్పందించిన ఆర్డీవో.. దీనిపై తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కోదాడలో ప్రభుత్వ భూములపై కబ్జాల దందా

**పెద్దల హస్తం ఉంది.. నేనేం చేయలేను" కమిషనర్ వ్యాఖ్యలపై ఆగ్రహం.**

**ఆర్డీఓ కార్యాలయం ఎదుట కోదాడ పరిరక్షణ సమితి ఆందోళన..**

**కమిషనర్ సస్పెన్షన్‌కు డిమాండ్.**

కోదాడ, మే 11(విజన్ ఆంధ్ర):



సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ కోదాడ పరిరక్షణ సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భూకబ్జాల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమితి నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భం గా కోదాడ పరిరక్షణ సమితి నాయకుడు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ..మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కొందరు అక్రమంగా ఆక్రమించుకుంటున్న ప్పటికీ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భూకబ్జాల అంశంపై మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నిస్తే "కబ్జాల వెనుక పెద్దల హస్తం ఉంది.. నేను ఏమీ చేయలేను" అని సమాధానం చెప్పడం దారుణమని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారి చేతులెత్తేయడం సిగ్గుచేటని విమర్శించారు. విధి నిర్వహణలో పూర్తిగా విఫలమైన మున్సిపల్ కమిషనర్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, ప్రభుత్వ భూములపై జరుగుతున్న కబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కోదాడ పరిరక్షణ సమితి హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు పొడుగు హుస్సేన్, కుదరవెల్లి బసవయ్య, మాదాల ఉపేందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

సూర్యాపేట మే 11:(విజన్ ఆంధ్ర)



సూర్యాపేట ఈనెల 13 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి బి.సులోచన రాణి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సిఎస్, డి ఓ,కస్టోడియన్, స్క్వాడ్స్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పకడ్బందీగా పరీక్షలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రధానంగా ఆయా పరీక్ష కేంద్రాలలో ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ఆదేక్వసి ఒకసారి చూసుకోవాలన్నారు. తమ కేంద్రానికి కేటాయించిన విద్యార్థుల సంఖ్యకు, ప్రశ్న పత్రాలకు మధ్య ఏమైనా వ్యత్యాసం ఉంటే తెలియపరచాలన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వీటిలో 9 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ కళాశాలలో కాగా 11 పరీక్ష కేంద్రాలు ప్రైవేటు కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో మొదటి, రెండో సంవత్సరం కలిపి మొత్తం 7142 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు ఈ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయము మొదటి సంవత్సరం, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తామన్నారు. దీనికిగాను 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 20 మంది చీఫ్ సూపరిండెంట్లు, 20 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఒక సిట్టింగ్ స్పాట్ బృందాన్ని ఏర్పాటు చేసి పారదర్శకము గా పరీక్షలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇసి సభ్యులు భాను నాయక్,వీడిఎస్ ప్రసాద్ లతోపాటు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి యాదయ్య, సి ఎస్,డివో, కస్టోడియన్లు, స్క్వాడ్స్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధుల గోల్‌మాల్

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**పెన్‌పహాడ్, మే 11( విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పడుతున్నాయని సామాజిక కార్యకర్త షేక్ మస్తాన్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ బేగం బినామీ పేర్లతో భారీగా అక్రమాలకు పాల్పడుతున్నా రని ఆయన ఆరోపించారు.వార్త వివ రాల్లోకి వెళ్తే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు అడ్డాగా మార్చుకు న్నారని ఫిర్యాదులో పేర్కొ న్నారు. అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫోటో క్యాప్షన్ నిబంధనను కూడా ఆమె తన తెలివితేటలతో పక్కదారి పట్టిస్తున్నారని మస్తాన్ తెలిపారు. తన ముఖచిత్రాన్ని స్కాన్ చేసి ఇతర వ్యక్తుల ఫోటోలను అప్లోడ్ చేస్తూ, పనికి రాని వ్యక్తుల పేర్లతో లక్ష లాది రూపాయలను బినామీ అకౌంట్ల ద్వారా స్వాహా చేస్తున్నారని ఆయన వివరించారు.గతంలో కూడా ఇవే అక్రమాలకు పాల్పడి రెండేళ్ల పాటు విధుల నుంచి తొలగిం చబడినప్పటికీ, ఆమె తీరులో మార్పు రాలేదని మస్తాన్ వాపోతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ మేట్ ఇద్దరూ కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహా రంపై సమగ్ర విచారణ జరిపి, ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయా లని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మస్తాన్ తన ఫిర్యాదులో కోరారు.

## ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలి

**నడిగూడెం, మే 11 ( విజన్ ఆంధ్ర ):**



కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న తొలి విడత ఇంటింటి సర్వేకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని తహసిల్దార్ ఎస్. సూరయ్య కోరారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన జనగణన సర్వే ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా 51 మంది ఎన్యూమరేటర్లు, 9 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ జనగణన సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో ఆరుగురు ఎన్యూమరేటర్లు, ఒక సూపర్వైజర్ సేవలందిస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేసిన వారు తమకు కేటాయించిన ఐడి నంబర్‌ను సంబంధిత ఎన్యూమరేటర్‌కు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని గోపీనాథ్, షేక్ రియాజ్, జిపిఓ కోటయ్య, సూపర్వైజర్ ఉపేందర్, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా 'జన గణన 2027'

**పెన్‌పహాడ్, మే 11( విజన్ ఆంధ్ర):**

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జాతీయ జనాభా గణన ప్రక్రియ సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి గ్రామంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఎన్యుమరేషన్ పనులను స్వయంగా పరిశీలించారు.ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ డిజిటల్ గణనలో ప్రతి ఒక్కరి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. మొదటి రోజే సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లు అందరూ పూర్తిస్థాయిలో హాజరై విధుల్లో పాల్గొనడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి కీలకమైన ఈ గణన ప్రక్రియకు ప్రజలందరూ సహకరించి, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాచారం అందించాలని తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**ఆత్మకూర్(ఎం) మే 11 (విజన్ ఆంధ్ర):**



ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామ సిపిఐ శాఖ సమావేశం తండ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పల్లెర్ల గ్రామంలోని గతంలో కొంత మందికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు ఇంకా అర్హులైన లబ్ధిదారు నిరుపేదలున్నారు.అదేవిదంగా ఈ ఆత్మకూరు మండలంలో చాలా గ్రామాలలో అర్హులైన వారు ఉన్నారు వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు .వృద్ధాప్య వితశీత్తు వికలాంగుల పెన్షన్ అర్హులైన వారికి ఇవ్వాలన్నారు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ మండల కార్యవర్గ సభ్యులు సోలిపురం లింగారెడ్డి,గుర్రం రాజమణి శాఖ కార్యదర్శి దుర్గాపతి నరసింహ సహాయ కార్యదర్శి కంబాలపల్లి కిష్టయ్య, వార్డ్ మెంబర్ అంబోజు రాములు ఏనుగు శ్రీను రెడ్డి బత్తిని లింగయ్య బండి గోపాల్ కన్నెబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నల ఆరోగ్యానికి ప్రభుత్వం అండ

**గుండాల, మే 11 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేతన్నల కోసం ప్రత్యేక "ఆరోగ్య భద్రత" మెగా వైద్య శిబిరాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. శిబిరానికి నేత కార్మికులు భారీగా తరలివచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డీఎంహెచ్ఓ సుమన్ కళ్యాణ్ మాట్లాడుతూ, నేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. కిడ్నీ, కంటి, ఊపిరితిత్తుల పరీక్షలతో పాటు షుగర్, బీపీ వంటి పరీక్షలను నిపుణులైన వైద్యులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య మాట్లాడుతూ నేతన్నలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలు, మందులను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, చిందం ప్రకాష్, దుడుక సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు పద్మశాలి సంఘం సన్మానం.

**కోదాడ, మే 11 (విజన్ ఆంధ్ర):**



కోదాడ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సంతోష్ కిరణ్ కు పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు గొర్రె రాజేష్ నేతృత్వంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు.?ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా చేనేత వర్గాల వారికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యాలయ పనుల నిమిత్తం ఎవరు వచ్చినా పారదర్శకంగా సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు నక్కా చంద్రం, పిండిప్రోలు శ్రీనివాస్, పంతంగి నరేష్, నక్క గోపి, కొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్, లైబ్రరీ ప్రారంభం

**కోదాడ మే 11 (విజన్ ఆంధ్ర):**

కోదాడ మండలపరిధిలోని కాపుగల్లు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఎం శ్రీ నిధుల ద్వారా రూ.33 లక్షల వ్యయంతో నిర్మించిన సైన్స్ ల్యాబ్,లైబ్రరీ భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ విద్యార్థులు ప్రయోగాల ద్వారా రాణించాలని అన్నారు. సైన్స్ ల్యాబ్, లైబ్రరీ విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, ఎంఈవో సలీం షరీఫ్, కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, గ్రామ ఉపసర్పంచ్ ముత్తవరపు సురేష్ కుమారి, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, పాఠశాల హెచ్ఎం వసుకుల రామారావు, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి.

**కోదాడ, మే 11(విజన్ ఆంధ్ర):**



కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనా చర్యలు తీసుకోకపోవడం పట్ల యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..సాధారణ ప్రజలకు ఓ నీతి.. మంత్రి కొడుక్కి మరో నీతా అని ప్రశ్నించారు. బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయా లని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శిం చారు. ఒక మైనర్ బాలిక మూడు నెలలుగా న్యాయం కోసం పోరాడాల్సి రావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బాధితురాలు,ఆమె కుటుంబాన్ని నేరస్థుల్లా వేధించడం అత్యంత దారుణమని మండిపడ్డారు."బేటీ బచావో" అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకత్వం,ఇప్పుడు కేంద్ర మంత్రి కుటుంబంపై వచ్చినఆరోపణలవిషయంలో ఎందుకు మౌనం వహిస్తోందని యన ప్రశ్నిం చారు. ఒక మైనర్ బాలిక అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ వెం టనే స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన అన్నారు.

## సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గుండు రామాంజి గౌడ్ ఎంపిక

**గరిడేపల్లి, మే 11 విజన్ ఆంధ్ర**



తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి సూచనల మేరకు, రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ.. తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశానని తెలిపారు. గరిడేపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా పలు బాధ్యతలు నిర్వహించానని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవిని అప్పగించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన నియా మకానికి సహకరించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, వేణు రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, జిల్లా సర్పంచులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అక్షరాలయానికి అండగా 'దొంగరి మురలయ్య ' కుటుంబం

### దోసపహాడ్‌లో వెల్లి విరిసిన దాతృత్వం

పెన్‌పహాడ్, మే 11( విజన్ ఆంధ్ర )



'పుట్టిన ఊరు.. చదువుకున్న బడి' రుణం తీర్చుకోవాలన్న వారి సంకల్పం ఆ గ్రామంలో విద్యా వెలుగులు నింపబోతోంది. అక్షరాలయం అభివృద్ధి కోసం దొంగరి మురలయ్య-సుగుణ దంపతులు, వారి కుమారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రమోద్ కుమార్ చూపిన 20 లక్షల రూపాయల దాతృత్వం జిల్లా వ్యాప్తంగా ప్రశంసలందుకుంటోంది.ఈ రోజుల్లో సొంత లాభం చూసుకోని వారు అరుదు. కానీ, తాము చదివిన పాఠశాల బాగుండాలని, భావి తరాలకు మెరుగైన వసతులు అందాలని దొంగరి మురలయ్య కుటుంబం తీసుకున్న నిర్ణయం అద్భుతం. రెండు అదనపు గదుల నిర్మాణం కోసం వారు అందించిన ఈ భారీ విరాళం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఒక దిక్సూచిగా మారింది. వారి సేవా గుణానికి గ్రామస్తులు జేజేలు పలుకుతున్నారు.ఈ బృహత్తర కార్యానికి మూలస్తంభం ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, పాఠశాల అవసరాలను గుర్తించి, దాతలను సమన్వయపరచడంలో ఆయన చూపిన చొరవ అమోఘం. ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే పాఠశాల రూపురేఖలే మార్చవచ్చని ఆయన నిరూపించారు. దాతలను ప్రోత్సహించి, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేసిన వెంకన్న గారిపై గ్రామ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.ఆదివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అత్యంత ఘనంగా సన్మానించారు. తమ ఊరి బిడ్డలు ఇంతటి గొప్ప మనసు చాటుకోవడంపై గ్రామ పెద్దలు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వలపట్ల సైదమ్మ లింగయ్య, ప్రధానోపాధ్యాయులు నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, ఉపాధ్యాయులు వెంకన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, ఉప సర్పంచ్ వరికుప్పల రాము, పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, జగన్, సైదులు, దొంగరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు

నడిగూడెం మే 11 (విజన్ ఆంధ్ర ):



తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, సోమవారం నిర్వహించిన విద్యా వారోత్సవాలను గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్. ప్రారంభించారు. డిజిటల్ విద్యా బోధన కొరకు ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలతో కళాశాలకు కొనుగోలు చేసిన నాలుగు డిజిటల్ ప్యానెల్ ను ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని కోరారు.కళాశాల మౌలిక సౌకర్యాలు కొరకు 20 లక్షల రూపాయలు మైన రిపేర్ల కోసం, 50,000 ల్యాబ్ పరికరాల కోసం, 25,000 ఆట వస్తువుల కొరక,36,000 అగ్ని మాపక కొనుగోలు పరికరాల కొరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము, జూనియర్ లెక్చరర్స్, ఈశ్వర్ శ్రీనివాస్ రజిత శ్రీనివాస్ వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థికి ఆర్థిక సాయం

### వైద్య రంగంలో రాణించి ప్రజలకు సేవ చేయాలి

### ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ : భాస్కర్

గట్టుప్పల్, మే 11 (: విజన్ ఆంధ్ర )



మునుగోడు నియోజకవర్గం గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన బరిగల పరశురాం కుమారుడు ప్రభుదాస్ నిరుపేద కుటుంబానికి చెందిన ఇతను ఎంబిబిఎస్ చదువుతున్నాడు. పై చదువులకు అ ర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారన్న విషయాన్ని స్థానికులతో తెలుసుకున్న ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ సోమవారం 20,వేల నగదును అందజేశారు.వైద్య రంగంలో ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. మెడికల్ విద్యార్థులు వైద్య రంగంలో రాణించి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. వీరి వెంట దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, సాయిలు, ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయం...

చౌటుప్పల్, మే 11 విజన్ ఆంధ్ర:



చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామానికి చెందిన పాపగళ్ళ బుచ్చయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా తమ కుమారులు గ్రామంలోనే ప్రజలకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని గ్రామ ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య అన్నారు,సోమవారం గ్రామంలోని చౌరస్తా వద్ద ప్రసిద్ధు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి రాజు సౌజన్యంతో డాక్టర్ మహేష్ ,డాక్టర్ నితిల్,డాక్టర్ సింధుజ రెడ్డి,డాక్టర్ సోమ శేఖర్,కంటి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పట్టణ కేంద్రాలలో అందించే వైద్యమును గ్రామ ప్రజల వద్దకు వచ్చి వైద్యం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని కొనియాడారు.రాబోయే రోజుల్లో కూడా గ్రామంలోని ప్రజలకు మరిన్ని వైద్య సేవలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెక్క ఉప్పలమ్మ,వార్డ్ నెంబర్ చింతకింద బుచ్చయ్య,ఓం ప్రకాష్,చెక్క శివ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బక్క మల్లయ్య,ప్రధాన కార్యదర్శి తిగుల్ల బాలరాజు,పాపగళ్ళ మహేష్,రాజశేఖర్,చందు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం డి వ్యక్తి మృతి

చిట్యాల, మే 11(విజన్ ఆంధ్ర);

చిట్యాల మండలం పెద్దకాపర్తి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బాతరాజు గణేష్ (52) మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లసింగారం గ్రామానికి చెందిన మృతుడు ఆదివారం సాయంత్రం పెద్దకాపర్తిలో జరిగిన ఒక వేడుకకు హాజరయ్యారు. వేడుక అనంతరం ట 30ఐ 0761 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు.పెద్దకాపర్తి పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ పోయించుకుని వెళ్తుండగా గురిజ వంశీ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ స్కూటీని బలంగా ఢీకొట్టడంతో ప్రమాదంలో మృతుడు రోడ్డుపై పడిపోయి తీవ్ర రక్తగాయాలకు గురయ్యారు. స్థానికులు ఆయనను వెంటనే నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే గణేష్ మరణించారు.ఈ ఘటనపై మృతుని అన్న కుమారుడు బాతరాజు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రవి కుమార్ తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి .. ఆడబిడ్డల భవిష్యత్తుకు ప్రభుత్వ భరోసా

కోదాడ, మే 11(విజన్ ఆంధ్ర):



పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 86 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.86 లక్షల 9 వేల 976 రూపాయల విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ఉద్దేశమని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో అనేక కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ తహసిల్దార్ లు సంతోష్ కిరణ్, ధ్రువ కుమార్, హిమ బిందు, సోశీమపంగు సూరయ్య, సరిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొత్తలపాలెం గ్రామంలో ఏసిఎఫ్ క్యాంప్

పాలకవీడు మే11 (విజన్ ఆంధ్ర)



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తలపాలెం గ్రామపంచాయతీ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే ఏ సి ఎఫ్ క్యాంపును సోమవారం ఏర్పాటు చేశారు, ఈ క్యాంప్ లో జ్వరము కళ్ళేతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, నీరసం/ అలసట చాతిలో నొప్పి, రాత్రిపూట చమటలు వంటి లక్షణాల తో ఉన్న వారి కళ్ళే పరీక్ష కొరకు శాంపిల్స్ క్వాలిటీగా తీసుకొని డిఆర్- టీబి సెంటర్ సూర్యాపేట కు పరీక్షలకు పంపించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సర్పంచ్ అందే. సుధ హాజరై లక్షణాలతో ఉన్న వారందరూ వచ్చి పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వి బాబు, హెల్త్ సిబ్బంది పీ రమ్య, ఎం ఎం ఎల్ హెచ్ పి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,హెల్త్ అసిస్టెంట్లు జిఎం నరసయ్య, ఎం నాగేంద్రమ్మ, బి నాగమణి, ఆశాలు జ్యోతి, నాగ సుకన్య, ఉపేంద్ర, నాగమణి పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం..

నూతనకల్, మే 11 (విజన్ ఆంధ్ర)




మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ను సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు సోమవారంప్రారంభించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారిరాముల నాయక్‌మాట్లా డుతూ మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా గంగమ్మ జాతర

**నేరేడుచర్ల, మే 11 విజన్ ఆంధ్ర:**



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ శివారులోని మూసీ నది ఒడ్డున గల గంగాదేవి జాతర సోమవారం సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు, ఆదివారం రాత్రి నుండి యాదవులు పసుపు కుంకుమలతో అలంకరించిన మందగంపులను నెత్తిన పెట్టుకోగా కుల పెద్ద రాసి బోనం ఎత్తుకొని జాతరను ప్రారంభించారు, మొదట పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు మూసీ నదిలో పవిత్ర స్నానాలు చేసి మూసీ నదిలోని గంగాదేవికి పసుపు కుంకుమలతో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు, మేకలు గొర్రెలతో గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, జాతరకు పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు హాజరయ్యారు, జాతర సందర్భంగా గంగమ్మ గుడి వద్ద, మూసీ నది పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక దుకాణాలు వెలిశాయి, నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు, చిల్లెపల్లి సర్పంచ్ కోడిద అపర్ణ మనోజ్, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ ఎంపీటీసీ గుడుగుంట్ల సైదులు లు పూజా కార్యక్రమంలో పాల్గొనగా పూజారులు జడ వెంకటేశ్వర్లు, జడగడ్డయ్య, ఆలయ కమిటీ సభ్యులు కొండ చిన్న రాములు, కొండ పెద్ద వెంకమ్మ, కొండ వెంకటమ్మ, కొండ కృష్ణయ్య, పెరం నర్సయ్య, బోరి గొర్ల పాపమ్మ, కొండ పిచ్చయ్య, కొండ సైదులు, కొండ వెంకన్న, కొండా వెంకయ్య, బోరు గొర్ల రోశయ్యలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**మునగాల, మే11 (విజన్ ఆంధ్ర):**



మునగాల మండల పరిధిలో నర్సింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు భారతి, బుచ్చిరెడ్డి, వెంకన్న, ఖాలీల్, రెడ్యానాయక్, రమేష్, దీలీప్, నర్సయ్య, ఆంజనేయులు, లను పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. అనంతరం నాటి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకుని, యోగా క్షేమాలను అడిగి తెలుసుకుని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సతీష్,ఉప్పలయ్య, వెంకటరెడ్డి, మహేష్,గోపి, నాగరాజు,స్వాతి రజియా బేగం, నాగమణి, సుహాసిని, రజీత, ఉన్నారు.

## గేదెల కోసం వెళ్ళి చెరువులో మునిగి వృద్ధుడు మృతి

**పెన్‌పహాడ్, మే 11 ( విజన్ ఆంధ్ర ):**

తప్పిపోయిన బర్రెల కోసం వెతుకుతూ, వాటిని బయటకు తోలే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఓ వృద్ధుడు మరణించిన విషాద ఘటన పెన్‌పహాడ్ మండలంలోని లింగాల గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన గార్లపాటి సత్యానారాయణ రెడ్డి (75)కి చెందిన బర్రెలు వారం రోజుల క్రితం తప్పిపోయాయి. అప్పటి నుండి ఆయన వాటి కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సమయంలో స్థానిక ఎర్ర చెరువులో బర్రెలు ఉండటాన్ని ఆయన గమనించారు.అవి తనవేనా కాదా అని గుర్తుపట్టడానికి, వాటిని నీటిలో నుండి బయటకు తోలడానికి సత్యనారాయణ రెడ్డి చెరువులోకి దిగారు. అయితే, ఊహించని విధంగా లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో నీటిలో మునిగిపోయారు. చెరువు కట్టపై ఉన్న ఆయన మనవడు మిర్యాల అరవింద్ ఇది చూసి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.మృతుడి కుమారుడు గార్లపాటి లచ్చి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ టి. రాములు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని వెలికితీసి, దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## లారీల కొరత తీర్చాలని తహ సిల్దార్ కు రైతులు వినతి పత్రం

**నూతనకల్, మే 11 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో లారీల సప్లై లేక ధాన్యపు కాంటాలు ఆగిపోవడంతో రైతులు మండల తహసిల్దార్ శ్రీనివాసరావుకు తమ ఆవేదనను తెలియజేస్తూ సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి వెంట వెంటనే లారీలు సప్లై అయ్యే విధంగా చూడాలని కోరుతూ సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీల సప్లై లేక ఎగుమతులు జరగక కాంటాలు అయినా దాన్యపు బస్తాలు నిలువ ఉండడంతో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని కాంటాలు వేయ డం నిలిపివేశారని,కాంటాలు ఎందుకు వేయడం లేదని అడిగితే లారీల కొరత ఉండడంతో కాంటాలు వేసిన బస్తాలు నిలువ ఉన్నాయని అందుకే కాంటాలు నిలిపివేసినట్లు వారు తెలిపారని అన్నారు.అకాల వర్షాలు పడినట్లయితే తమ ధాన్యపురాసులు నిలువ ఉన్న కాంటాలు వేయబడిన బస్తాలు తడిసి ముద్దయి మాకు అపార నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి లారీల సప్లై నీ వేగవంతం చేసి ధాన్యపు కాంటా లు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.రైతుల ఆవేదనము గమనించిన తహసిల్దార్ శ్రీనివాసరావు ఉన్నతాధికారులతో మాట్లాడి లారీలు సప్లై అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్ రెడ్డి,గంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి,లింగారెడ్డి, జనార్దన్ రెడ్డి,లింగయ్య, పుల్లారెడ్డి,మహేష్,సైదులు, రవిశేఖర్ రెడ్డి,చాంప్ల,సత్తిరెడ్డి, చంద్రారెడ్డి, సైదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దారి కల్పించి పునఃప్రారంభించాలి

**నేరేడుచర్ల, మే11 విజన్ ఆంధ్ర:**

నేరేడుచర్ల మండలంలోని నర్సయ్యగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు దారి కల్పించి పాఠశాలను పునఃప్రారంభించాలని కోరుతూ యుఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఉదయసింహారెడ్డి మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నర్సయ్య గూడెంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలకు సరైన దారి లేకపోవడంతో పాఠశాల మూతపడిందని తెలిపారు.పాఠశాల మూతపడటంతో అక్కడి చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఆ ప్రాంతంలో అంగన్వాడి కేంద్రం కూడా లేకుండా పోయిందని,ప్రస్తుతం అంగన్వాడి టీచర్ తన ఇంటిలోనే కేంద్రాన్ని నిర్వహిస్తూ పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ప్రాథమిక విద్య బోధిస్తున్నారని చెప్పారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత దారి ఏర్పాటుచేసి పాఠశాలను పునఃప్రారంభించాలని చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యా వారోత్సవాలు ప్రారంభం

**నడిగూడెం. మే 11 (విజన్ ఆంధ్ర)**

నడిగూడెం మండలం లో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఈరోజు వల్లాపురం గ్రామంలో మండల విద్యాధికారి వనం సత్యనారాయణ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరాలని వాటిలో నాణ్యమైన భోజనమును చదువును బోధిస్తున్నారు, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు, ఇస్తున్నారని కంప్యూటర్ విద్య ఐ ఎఫ్ పి ప్యా నల్స్ తో డిజిటల్ తరగతులు బోధిస్తున్నారు, కావున గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి శంకర్ సుబ్బారావు రాజశేఖర్ శ్రీ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యా వారోత్సవాల్లో పాల్గొని ప్రజలను కలిసి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులను పంపించాలని ప్రచారం చేశారు.

## బొడ్డు బాలకృష్ణ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**చిట్యాల, మే 11 ( విజన్ ఆంధ్ర);**

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బొడ్డు బాలకృష్ణ సంతాప సభకు ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ నెల 1వ తేదీన న్యోష్ ల్యాబ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో బాలకృష్ణ మృతి చెందగా సోమవారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్,నాయకులు అందె రాములు అద్దెల లింగారెడ్డి స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిక్కుమల్ల గ్రామపంచాయతీ పరిశీలన..

**నూతనకల్, మే 11 (విజన్ ఆంధ్ర)**

మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామపంచాయతీని మండల అభివృద్ధి అధికారి సునీత సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఈజీఎస్,ఫీచర్ ఛానల్,నర్సరీ పనులను, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.అనంతరం గ్రామంలో మగ్గాలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న 40 మంది కుటుంబాలకు సామాజిక మరుగుదొడ్లు కావాలని ఇటీవల పిడి డిఆర్డిఓ కి వినతిపత్రం ఇచ్చినందున వారిని పరిశీలించి తదుపరి చర్యలకు నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామసహాయం మమత అనుపమ్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఆకుల ఉమేష్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలపై అక్రమ కట్టడాల తొలగింపునకు గ్రామ పాలకవర్గం తీర్మానం

**నడిగూడెం, మే 11 ( విజన్ ఆంధ్ర ):**

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో డ్రైనేజీలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని గ్రామ పాలకవర్గం కీలక తీర్మానం చేసింది. సోమవారం సర్పంచ్ వెంకట రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు తెలిపారు.గ్రామంలో మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగిస్తున్న నిర్మాణాలను గుర్తించి తక్షణమే తొలగించే చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ నాగార్జునతో పాటు వార్డు సభ్యులు శ్రీను, వీరభద్రం, వంశీ, గోపి, దీపిక, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాయాలైన పందెంకోడికి అరుదైన అరుదైన శస్త్ర చికిత్స

**కోదాడ, మే 11 (విజన్ ఆంధ్ర):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన పందెం కోళ్ల పోరులో ఓడిపోయిన పుంజు కి చిన్న గాయంతో బ్రతికి పోగా గెలిచిన పుంజులకు మాత్రం పది చోట్ల బలమైన లోతైన గాయాలతో పాటు ప్రత్యర్థి కోడిపుంజు కత్తి తగిలి పొట్ట పగిలి కార్జం, పేగులు బైటకు వెళ్లాయి .వేల రూపాయల విలువజేసే పుంజులు కావడం అందులోనూ గెలుపు రుచిమరిగినవి కావడంతో వాటిని ఎలాగైనా బ్రతికించుకోవాలని యజమాని వైద్యం కోసం నేడు ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువచ్చారు. పందెం కోళ్ల గాయాల తీవ్రతను పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ,శస్త్ర చికిత్సలు నిర్వహించి కాలేయం పేగులు యథాస్థానంలో సరిచేసి పగిలిన పొట్టను అతికించి , మిగిలిన పదిగాయాలను అతికించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ గతంలో కత్తులు తగిలి గాయాలయ్యేవి కానీ ఇలా పొట్టలు పగిలిన చరిత్ర లేదని , ప్రత్యర్థి పుంజు బలమైన దెబ్బ వేయడంతో విచక్షణ కోల్పోయిన పుంజు తాను చనిపోయినా ప్రత్యర్థిని వదలకూడదనే కసితో ఎడా పెడా కాలి కత్తితో దాడి చేయడంతో ఇలా పొట్ట పగిలి ఉంటుందని, ఇది అత్యంత అరుదైన ఘటన అని అన్నారు.శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.